538) గుండక్రియ

ప|| అనాది జీవుడన్నియు గన్నవే | వినోదమిందలి విరతే వలయు ||

చ|| వెలిదోచిన యీ విశ్వంబెల్లా | కలసిన మనోగతములివి |
పలు విషయేంద్రియ భావములెల్లా | వెలయదా ననుభవించినవే ||

చ|| సహజపు వర్ణాశ్రమము లివెల్లా | యిహమున దా ధరియించినవే |
బహువేదశాస్త్రపఠన లివేల్లా | వహి కెక్కగ దా వచియించినవే ||

చ|| దినదినసంసారతిమిరంబెల్లా | ఘనముగ దను మున్ను గప్పినవే(దే?) |
అనయము శ్రీవెంకటధిపు డాత్మకు | ననిచి తొల్లి కల నాయకుడే ||